విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 19, డిసెంబరు 2025

మెడికల్ విద్య ప్రైవేటికరణ ఆపాలి

- మెడికల్ విద్య ప్రైవేటికరణ ఆపాలి
- జీవో నెంబర్లు 590, 107, 108లను రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదు
- నంద్యాల మెడికల్ కళాశాల ఎదుట ధర్నా
- పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.రామాంజనేయులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం పీపీపీ విధానం పేరుతో మెడికల్ విద్యను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ 107, 108, 590 జీవోలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి నుండి మెడికల్ కాలేజ్ వరకు ధర్నా నిర్వహించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడులు మాట్లడుతూ పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమించుకోవాలని, జీవో నెం: 590, 107. 108లు రద్దు చేయాలని, వైద్య కళాశాలల్లో పబ్లిక్ ప్రైవేట్, పార్టనర్స్ (పిపిపి) విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరమైనదని ఆరోపించారు. సెప్టెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం:590 విడుదల చేయడం ద్వారా మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ పరిధిలోకి తీసుకురావడం దుర్మాంగన్నారు. పీపీపీ విధానం వలన ప్రభుత్వ భూములు, భవనాలు, వసతులు, కాలేజీల అనుపత్రులు దాదాపు 60 ఏళ్ల పాటు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్లిపోతాయన్నారు. మొత్తం 1,500 సీట్లు త్వరగా అందుబాటులోకి వస్తాయని, అందులో 75 శాతం సీట్లు కన్వీనర్ కోటా కింద పేదలకు లభిస్తాయని చెబుతు న్నా, 25 శాతం యాజమాన్య కోటా సీట్లను (375 సీట్లు) ఒకొక్కటి రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు విక్రయించే అవకాశం ఉందనీ, దీంతో పేద, మధ్య తరగతి వర్గాలకి వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం: 590 తక్షణమే ఉపసంహరించాలని, జీవోలు 107, 108లను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, నాగ రాముడు, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, సిపిఐ నంద్యాల జిల్లా సమితి సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఓ రాము నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

ఆత్మకూరులో..

డోన్‌లో..

ఆళ్లగడ్డ అంటే శిల్పాల అడ్డాగా తీర్చిదిద్దాం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : శిల్పా కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంవీ నగర్ లోని దత్త సాయి కళ్యాణ మండపంలో ఆళ్లగడ్డ శిల్ప కళాకారులకు టూల్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. లేపాక్షి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ శిల్ప కళాకారులకు 50 మందికి కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విదేశాలలోను మన శిల్పులు తమ ప్రతిభను చాటి చెప్పారన్నారు. శిల్ప కళాకారులందరూ హెల్త్ కార్డు తీసుకోవాలని, శిల్పాలు చేసే సమయంలో వచ్చే డస్ట్ వల్ల హెల్త్ చాలా వరకు దెబ్బతింటుందని అందుకని ప్రతి ఒక శిల్ప కళాకారులు హెల్త్ కార్డు తీసుకోవాలన్నారు. ఆళ్లగడ్డ అంటే గతంలో భయపడే వారని, ఇప్పుడు ఆళ్లగడ్డ అంటే శిల్పాల అడ్డగా తీర్చిదిద్దామన్నారు. రాబోయే రోజుల్లో ఆళ్ల గడ్డలో 100 ఎకరాలను తీసుకోని ప్రతి ఒక్క ఇంటికి మూడు సెంట్లు స్థలం ఇవ్వడమే కాకుండా ఆడిటోరియం కట్టించి అందులో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసి బయట నుంచి వెళ్లే ప్రయాణికులకు అక్కడే తిని శిల్పాలు చూసి వెళ్లే లాగా కట్టిస్తామన్నారు. హస్తకళల చైర్మన్ పసుపు లేటి హరిప్రసాద్ మాట్లాడుతూ వంశపార్యం పరంగా వస్తున్న కళలను కాపాడాలన్నారు. రాతి శిల్పకళలో విశిష్ట సేవలు అందించిన హంపి అవార్డు గ్రహీత ఇడమకంటి శంకరాచార్యుని సత్కరించారు. అంతకుముందు సద్గురు సాయి బాబాను ఎమ్మెల్యే అఖిలప్రియ, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ హరి ప్రసాద్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హస్తకళల అభివృద్ధి సంస్థ డైరెక్టర్లు శ్రీనివాసులు, సోమశేఖర్, హస్తకళల కార్యా లయం సహాయ సంచాలకులు సత్యమూర్తి, మేనేజర్లు తిమ్మయ్య, బాలాజీ, కౌన్సిలర్ గురుమూర్తి, లేపాక్షి సిబ్బంది పాల్గొన్నారు.

చౌడేశ్వరి అమ్మవారి చండీ హెూమం ముగింపు

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలో నందవరం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్నటువంటి చండీయాగం గురువారం నాడు పూర్ణాహుతి తో ముగిసింది. గత కార్తీక పౌర్ణమి నుండి దీక్ష చేపట్టిన చౌడేశ్వరి అమ్మవారి భక్తులు అమ్మవారికి ఇరుముడి సమర్పించి దీక్ష విరమణ చేయడం జరిగింది. రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం.శ్రీనివాస్ రెడ్డి, ఆలయ చైర్మన్ పివి నాగార్జున రెడ్డి అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి పర్యవేక్షిం చారు. భక్తులకు ఉచితంగా అన్నదాన సత్రం నందు ప్రసాద వితరణ చేశారు.

శిల్ప కళాశాలను ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్త కళాభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ పీఏసీ సభ్యులు డాక్టర్ పసుపు లేటి హరిప్రసాద్ కు ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి, జనసేన నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత పొందిన ఆళ్లగడ్డ శిల్ప సంపద అభివృద్ధి కొరకు ఆళ్లగడ్డ పట్టణంలో శిల్ప కళాశాలను ఏర్పాటు చేయాలని అలాగే ఈ ప్రాంత యువతకు శిల్పకళా నైపుణ్యం మరియు శిల్పకళ గురించి అభివృద్ధి చేయుటకు కళాశాల ఏర్పాటు చేస్తే యువతకు మరింత చేరు అయ్యేలా ఉంటుందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం కోసం శిల్ప కళాశాల ఏర్పాటు చేసి, ఈ ప్రాంతంలో శిల్పకళా అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుండి సహాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు ఎంఎస్ మాబు హుస్సేన్, మండల కన్వీనర్ దూదేకుల కొట్లో బాబు ఉన్నారు.

అల్లుడి మోజులో భర్తను కడతేర్చిన భార్య

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : అల్లుడితో ఉన్న వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్త చాకలి గుర్రప్పను అల్లుడు పెద్ద లింగమయ్యతో కలసి దారుణంగా హత్య చేసింది భార్య సుభద్ర. నంద్యాల పట్టణ శివారులోని నందమూరినగర్ లో కులవృతి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు చాకలి గుర్రప్ప, సుభద్ర దంపతులు. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కూతురు లక్ష్మిని రుద్రవరం మండలం తువ్వపల్లెకు చెందిన పెద్ద లింగమయ్యతో వివాహం చేశారు. వీరిద్దరికి ముగ్గురు కుమార్తెలు సంతానం. పెద్ద లింగమయ్య తరచూ నంద్యాలకు వస్తున్న క్రమంలో అత్త సుభద్రతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఐతే ఈ వ్యవహారం బయటపడడంతో సుభద్ర, పెద్ద లింగమయ్యలను పలుమార్లు గుర్రప్ప, అతని బంధువులు మందలించారు. కానీ వీరి మాటను ఖాతరు చేయకుండా తమ వివాహేతర సంబంధాన్ని కొనసాగించారు సుభద్ర, పెద్ద లింగమయ్య. నిన్న వీరిద్దరూ గుర్రప్పతో సుర్షణపడ్డారు. తమకు అడ్డుగా ఉన్న గుర్రప్పను చంపడానికి ప్రయత్నించి గుర్రప్ప మెడకు రిబ్బన్లను బిగించి, ఊపిరి ఆడనివ్వకుండా చేసి హత్య చేశారు. తర్వాత పెద్ద లింగమయ్య పరారయ్యారు. ఉదయం గుర్రప్ప సహజంగానే మృతి చెందినట్లు చిత్రీకరించడానికి సుభద్ర ఏడవడం ప్రారంభించింది. రూరల్ సీఐ ఈశ్వరయ్య ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సుభద్ర, పెద్ద లింగమయ్యలపై హత్య కేసు నమోదు చేసియినట్లు సీఐ తెలిపారు.

కొలతల విషయంలో ఘర్షణ.. కేసు నమోదు

విశాలాంధ్ర - రుద్రవరం: మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో పొలం కొలతల విషయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరగడంతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ బాలన్న తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల17వ తేదిన ఉదయం బీరం సాయి రెడ్డి, బీరం చిన్న వెంకట రెడ్డి ఇరు వర్గాలు పొలం దగ్గర సర్వే చేసుకోను విషయం లో ఘర్షణ పడ్డారన్నారు. ఇదే విషయంతో రాత్రి 9 గంటల సమయంలో సాయి రెడ్డి, అతని బంధువులు 5 మంది, వెంకటరెడ్డి అతని బంధువులు 6 మంది ఇరువర్గాల కర్రలతో కొట్టుకొనగా రక్త గాయాలు అయ్యాయన్నారు. ఇరువురి పిర్యాదు మేరకు 02 కేసులు రుద్రవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

రూపాయకే చపాతీ, కర్రీ

- పేదల ఆకలి తీర్చేందుకే విశాలక్షి పథకం
- నంద్యాల వాసి గోళ్ళ రాజేష్ ఆర్థిక సహకారంతో రూపాయికే చపాతీ, కర్రీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పేదల ఆకలి తీర్చేందుకే విశాలక్షి పథకమని, నంద్యాల వాసి, ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ రాజేష్ ఆర్థిక సహకారంతో రూపాయికే ప్లేట్ చపాతీ, కర్రీ ఇస్తున్నట్లు కార్యక్రమ సమన్వయకర్త, సీనియర్ పాత్రికేయులు నూర్ భాషా తెలిపారు. నంద్యాల పట్టణ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సంఘమిత్ర బాలుర గృహం సమీపంలో ఏర్పాటు చేసిన చపాతి కౌంటర్ ను కూరగాయల మార్కెట్ అధ్యక్షులు షేక్ అర్షద్, ఏపీయుడబ్లుజే జిల్లాకార్యదర్శి ఉస్మాన్ భాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోళ్ళ రాజేష్ పేదలకు తన వంతు సహాయం అందించేందుకు పేదల ఆకలి తీర్చేందుకు ఒక రూపాయికే చపాతీ, కర్రీపప్పు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని, పేద ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గోళ్ళ రాజేష్ తల్లి విశాలాక్షి పేరిట ఈ పథకం ప్రారంభించడం జరిగిందని, ప్రతిరోజు ఈ పథకాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గోళ్ళ రాజేష్ నంద్యాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని, ఇటీవల తుఫాన్ వల్ల పంట దెబ్బతిన్న కౌలు రైతులకు ఆర్థిక సహాయం, దీర్ఘకాలిక రోగులకు మందులు కొనేందుకు ఆర్థిక సహాయంగా కొన్ని లక్షల రూపాయలు పంపిణీ చేశారని, నిరుద్యోగ వికాసభృతి కింద ఉద్యోగం లేని నిరుద్యోగులకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున రెండు లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నంద్యాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మెగా రైతు మేళను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : మెగా రైతు మేలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి హరీష్ రాజా తెలిపారు. గురువారం పట్టణంలోని నంద్యాల రోడ్డులో ఉన్న టిడిపి మాజీ ఇంచార్జి విక్టర్, శేఖర్ ఫీలింగ్ స్టేషన్ వద్ద రెండు రోజులు పాటు రైతు మెగా మేల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్ర పరికరాల ట్రాక్టర్లను ఉపయోగించే చుట్టుపక్కల గ్రామీణ రైతాంగానికి ఇది ఒక మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైల్ సేల్స్ మేనేజర్ సురేంద్ర, రీజినల్ మేనేజర్ లుబ్రి కేన్స్, రైతులు పాల్గొన్నారు.

నంద్యాలలో యువకునిపై హత్యాయత్నం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం నడిగడ్డకు చెందిన కటికె అసిఫ్ పై జరిగిన హత్యాయత్నం కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన వన్ టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. నడిగడ్డ ప్రాంతంలో మంగళవారం రాత్రి కొట్టి, బీర్ బాటిల్ తో పొడిచిన నిందితులు సమీర్, వసీం, సోహైల్, అప్సర్ లను అరెస్ట్ చేసినట్లు సిఐ తెలిపారు. 15వ తేదీన రెహన్‌తో సోహైల్ గొడవ పడుతుండగా అసిఫ్ విడిపించాడు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న నిందితులు నలుగురు మంగళవారం రాత్రి నడిగడ్డలోని పబ్లిక్ లెట్రిన్‌ల సమీపంలో ఆసిఫ్‌ను చంపాలనే ఉద్దేశంతో అతనిపై దాడి చేసి చేతులు, కాళ్లతో కొట్టి, పగిలిన బీర్ సీసా ముక్కతో పొడిచి రక్త గాయాలు చేసారని, ఈ మేరకు నలుగురు నిందితులను నడిగడ్డ వీధి వెనుక ఉన్న వెంచర్ సమీపంలో అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. వీరి వద్ద నుండి రెండు బైకులు, బీర్ బాటిల్ ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

తొలగించిన కార్మికులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: గత 25 ఏళ్ల నుండి నంద్యాల ప్రభుత్వ జిల్లా వైద్యశాల నందు విధులు నిర్వహిస్తున్న కార్మికులను గత కొన్ని రోజుల కిందట ఒక కాంట్రాక్టర్ రావడం వల్ల కార్మికులను విధుల నుంచి తొలగించారని అందువల్ల ప్రస్తుత కాంట్రాక్టర్ వారిని విధుల్లోకి తీసుకోవాలని జిల్లా వైద్యశాల అధికారినికి ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానంగా నంద్యాల సర్వజన హాస్పిటల్ నందు పనిచేస్తున్న కార్మికులను తొలగించడం చాలా దారుణమన్నారు. గత 25 ఏళ్ల నుండి శానిటేషన్ వర్కర్స్‌గా పనిచేస్తున్న వారిని 50 ఏళ్ల వయోపరిమితి పెట్టి అనేక అను సంబంధ నిర్ణయాలతో అక్రమంగా అన్యాయంగా తొలగించడం జరిగిందన్నారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి.మురళీధర్, కార్మికులు వి.తులసమ్మ, పి.సులోచనమ్మ, డి.నాగేంద్రమ్మ, హరిప్రియ, అద్దాకు లక్ష్మి, లక్ష్మీ నరసింహ, రాజమ్మ, సునీత, సరస్వతి, వెలుగు వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు.

బాల కార్మికులు పనిలో పెట్టుకుంటే శిక్ష

విశాలాంధ్ర - వెలుగోడు: షాపుల యజమానులు, బైక్ మెకానిక్ షెడ్ లలో మిగతా షాప్‌లలో బాల కార్మికులను పనిలో పెట్టుకోకూడదని, అలా పెట్టుకుంటే కేసు నమోదు చేస్తామని ఆత్మకూరు సహాయ కార్మిక అధికారిణి సారా మార్గరెట్, నంద్యాల సర్కిల్ 1 సహాయ అధికారిణి విద్యావతిలు పేర్కొన్నారు. పట్టణంలోని షాపులలో, మెకానిక్ షెడ్‌లలో యజమానులకు అవగాహన కల్పించారు. నంద్యాల రోడ్డు లో డిపౌల్ స్కూల్ నుంచి గండి పేట వరకు, పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి అరుగుల వరకు గల షాప్ లను తనిఖీ చేసారు. ఎటువంటి బాల కార్మికులు కనపడలేదు. షాప్‌లలో 18 ఏళ్లలోపు బాల కార్మికులను పనులలో పెట్టుకోకూడదన్నారు. ఐసిపిఎస్ అధికారి సునంద కుమారి, నంద్యాల బర్డ్ సొసైటీ సంపత్,హెర్ప్స్ సొసైటీ నుండి భాస్కర్, రాజు పోలీస్ ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీలు పాల్గొన్నారు

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - మిడుతూరు: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. గురువారం మండల పరిధిలోని చౌట్కూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి ఇంచార్జ్ మాండ శివానందరెడ్డి మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టిందన్నారు. గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం మరలా అధికారంలోకి రావడంతో వాటికి పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు వేస్తుందన్నారు. ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి,వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు వంగాల శివరామిరెడ్డి, గుండం సర్వోత్తమ రెడ్డి, ఖాజా షహబాజ్, నరసింహ గౌడ్, సల్కోటి గోవర్ధన్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో జిల్లా స్థాయిలో రాణింపు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల ఉపాధ్యాయ క్రికెట్ టీం జిల్లాస్థాయిలో రాణించి రన్నర్ గా నిలిచింది. ప్రభుత్వ ఆదేశాలతో ఇటీవల మండల స్థాయి ఉపాధ్యాయ క్రికెట్ పోటీలను నిర్వహించి, అనంతరం డివిజన్, జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను విద్యాధికారులు నిర్వహించారు. డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలలో కొలిమిగుండ్ల మండల ఉపాధ్యాయ క్రికెట్ బృందం 17న సిరివెళ్ల టీం పై విజయం సాధించి జిల్లా స్థాయి ఫైనల్‌కు చేరుకున్నారు. పోటీలను నంద్యాలలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజీ నందు కార్యదర్శి శివరాం, ఎంఈవోలు బ్రహ్మం, శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 18న రామకృష్ణ డిగ్రీ కాలేజీ క్రీడ మైదానం నందు జిల్లా స్థాయి ఫైనల్‌లో కొలిమి గుండ్ల, రుద్రవరం టీములు పోటీ పడగా, రుద్రవరం ఉపాధ్యాయ టీం విజేతగా నిల్చగా, రన్నర్‌గా కొలిమిగుండ్ల టీం నిలిచినట్టు ఎంఈఓ అబ్దుల్ కలాం తెలిపారు. కొలిమిగుండ్ల క్రికెట్ టీం కెప్టెన్‌గా ఓబులేసు, సభ్యులు శ్రీకాంత్ రెడ్డి,సుబ్బయ్య, జయంత్, వెంకటేష్ నాయక్, హరిప్రసాద్, రాఘవేంద్ర, విజయ్ రెడ్డి, నాగరాజు, ఉండగా కమిటీ మెంబర్స్‌గా నాగరాణి, కంబగిరి,విజయ్ లు ఉన్నారు.

గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 2.5 కేజీల గంజాయి, మారుతి కారు స్వాధీనం చేసుకున్నట్లు నంద్యాల సబ్ డివిజన్ ఎఎస్పీ మందా జావళి ఆల్ఫోన్స్ తెలిపారు. గురువారం నంద్యాల ప్రథమనంది దేవాలయం ఆర్చ్ వద్ద గాజులపల్లి మండలం బసాపురం గ్రామానికి చెందిన షేక్ మునీర్ బాషా అరకుకు చెందిన వ్యక్తి నుండి గంజాయిని కొని తన షిఫ్ట్ డిజైర్ కారులో నంద్యాలకు తీసుకొని వచ్చి తనకు వరసకు తమ్ముడైన షేక్ మహబూబ్ బాషాకు గంజాయిని ఇస్తూ ఉండగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు 3వ పట్టణ సిఐ కంబగిరి రాముడు, అతని సిబ్బంది, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, ఎక్సైజ్ ఎస్ఐ వరప్రసాద్ లతో కలసి మునీర్ బాషాను తనిఖీ చేసి అతని వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసినట్లు ఎఎస్పీ తెలిపారు. ఈ మేరకు నంద్యాల 3వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.

సీఎం కి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు రావడంపై హర్షం వ్యక్తం

విశాలాంధ్ర - బనగానపల్లె : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు రావడం పట్ల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక సంస్కరణలతో నూతన ఒరవడికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒరువాడి చుట్టారన్నారు. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతోనే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ని పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్ది దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశ్రామిక రంగ సంస్కరణల్లో ముఖ్యమంత్రి కృషికి ఈ అవార్డు నిదర్శనం అన్నారు.

స్తంభాలు వేశారు.. లైట్లు మరిచారు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణంలోని స్వామి నగర్ లో ఇటీవల నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. వాటికి విద్యుత్ బల్బులు ఏర్పాటు చేయడం మర్చిపోయారు. దీంతో చీకటి పడితే అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకటి పడిన తర్వాత ఇండ్ల నుంచి బయటికి వెళ్లాలంటే విష పురుగులు, కీటకాల బారిన పడాల్సి వస్తుందని వారు భయాందోళన చెందుతున్నారు. ఇటీవల వచ్చిన మెంతు తుఫాన్ కారణంగా స్వామి నగర్ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వామి నగర్ కు వచ్చి కాలనీ వాసులను పరామర్శించారు. అక్కడి ప్రజలు మంత్రి కి కాలనీ సమస్యలు తెలుపుతూ కరెంటు తీగలు నేల వాలి ఉన్నాయని ప్రజలు మంత్రికి విన్నవించుకున్నారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు స్తంభాలు మార్చి కొత్త సంభాలు వెయ్యాలనీ ఆదేశాలు జారీ చేశారు. వంబర్ 28న విద్యుత్ స్తంభాల ఏర్పాటు పూర్తి చేసినప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు ఇప్పటివరకు వీధి దీపాలు ఏర్పాటు చేయలేదంటు కాలనీ వాసులు ఆగ్రహా వ్యక్తం చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళా మృతి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని వైయస్సార్ కాలనీకి చెందిన శిరీష (27) కాలిన గాయాలతో చికిత్స పొందుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందింది. వివరాల మేరకు కాలనీలోని సుదర్శన్ భార్య శిరీష ఈనెల 13వ తేదీన ఇంటిలోని కసువును బయటకు ఊడ్చి నిప్పు పెట్టి ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడింది. తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు 108లో తాడపత్రి ప్రభుత్వ హాస్పిటల్ తరలించగా అక్కడి వైద్యుల సూచనల మేరకు మరింత మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం శిరీష మృతి చెందింది.

ముగ్గురిపై చోరీ కేసు

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో చోరీ చేసి వస్తువులను తరలిస్తుండగా పట్టుబడిన ముగ్గురిపై చోరీ కేసు నమోదు చేసినట్లు సిఐ రమేష్ బాబు గురువారం తెలిపారు. మండలంలోని గోరుమాన్ పల్లి గ్రామానికి చెందిన కంబగిరి, నాగ బ్రహ్మయ్య, తుమ్మలపెంటకు చెందిన షేక్ హాజీ వలితోపాటు మరి కొంతమంది అంకిరెడ్డిపల్లి గ్రామ వెలుపల గీత ఆశ్రమం సమీపంలో సోలార్ ఫ్యాన్లకు సంబంధించిన ఇనుప గరండాలను చోరీ చేశారు. వారు చోరీ చేసిన వస్తువులను వాహనంలో తరలిస్తుండగా గ్రామ సమీపంలోని సాయిబాబా గుడి వద్ద పట్టుబడ్డారన్నారు. వాహనంతో పాటు చోరీ వస్తువులను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పోలీస్ అధికారుల ఫోటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తున్న మహిళలు

- పోలీస్ అధికారుల ఫోటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తున్న మహిళలు
- ఆపై సోషల్ మీడియాలో పోస్టింగులు
- తలనొప్పిగా మారిన తల్లి, కూతురు వ్యవహారం
- అరెస్ట్ చేసి కటకటాల వెనక్కు పంపించిన పోలీసులు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పోలీసు అధికారుల ఫోటోలను అసభ్యకరమైన రీతిలో మార్ఫించేసి, సోషల్ మీడియాలో పోస్టింగులు పెడుతున్న ఇద్దరు మహిళలను గురువారం కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు వాళ్ళిద్దరూ తల్లి, కూతుర్లు కూతురు పేరు బందెల స్పందన, తల్లి మార్తమ్మ. వీరిది ఉయ్యాల వాడ మండలం, మాయలూరు గ్రామం. అయితే గత కొన్నేళ్లుగా వీరు కోవెలకుంట్ల పట్టణంలోని గాంధీ నగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరిద్దరూ పోలీస్ అధికారులను టార్గెట్ చేస్తూ యూనిఫాంలో ఉన్న పోలీస్ అధికారుల ఫోటోలను సేకరించి వాటిని మార్ఫింగ్ చేసి అసభ్యకరమైన రీతిలో ఫోటోలను తయారుచేసి, ఆపై ఆ ఫోటోలను వాట్సప్, ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ తదితర సోషల్ మీడియా లలో పోస్టింగ్ చేస్తున్నారు. ఇది పోలీసులకు ఇబ్బందికరంగా మారింది. పోలీసులు ఎంత వారించినా వారు పద్ధతి మార్చుకోవడం లేదు. గత కొన్ని ఏళ్ల క్రితం జరిగిన ఓ కేసు వ్యవహారంలో వారికి న్యాయం జరగలేదని తరచూ పోలీస్ స్టేషన్ రావడం పోలీసులతో గొడవ పెట్టుకోవడం ఇది వారి తీరు. కొద్దిరోజులుగా కోవెలకుంట్ల సంజమల రేవనూరు, ఆళ్లగడ్డ పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసిన పోలీస్ అధికారులు, పోలీసు దుస్తుల్లో ఉన్న అధికారుల ఫోటోలను అసభ్యకరంగా మార్ఫిం చేసి ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ అకౌంట్లో తరచూ పదేపదే పోస్టింగులు పెడుతూ ఉండడంతో వీరిపై కేసులు నమోదు చేసిన పోలీసులు ఈ ఇద్దరు మహిళలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గతంలో వీరిపై కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు ఉన్నాయి. ఈ ఏడాది మే 6న కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్‌లో పోలీసుల విధు లకు ఆటంకం కలిగించి పోలీసుల పైన దౌర్జన్యం చేసినందుకు పోలీసులు వీరిపై కేసు నమోదు అయింది. వీరి నుండి రెండు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నేర ప్రవృత్తి ఉన్న ఈ ఇద్దరు తల్లి కూతుర్లను జిల్లా బహిష్కరణ చేసేందుకు నంద్యాల జిల్లా కలెక్టర్‌కు సిఫారసు చేసినట్లు కోవెలకుంట్ల సీఐ హనుమంతు నాయక్ తెలిపారు.

బాలలకు లయన్స్ క్లబ్ నూతన దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లైఫ్ పరివర్తన సెంటర్లో ఉన్న హెచ్ఐవీ బాలలు 30 మందికి నూతన దుస్తులు పంపిణీ చేశారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు బాబురావు సౌజన్యంతో బాలలు ఎంపిక చేసుకున్న దుస్తులను లైఫ్ పరివర్తన సెంటర్ నిర్వాహకులు అబ్రహం లింకన్‌కు అందజేశారు. సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ రవికృష్ణ, బాబురావు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా లైఫ్ పరివర్తన సెంటర్ హెచ్ఐవి బాలలకు నంద్యాల లయన్స్ క్లబ్ తరఫున సహకారం అందిస్తున్నామని, భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. అబ్రహం లింకన్ నంద్యాల లయన్స్ క్లబ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణతో పాటు లయన్స్ క్లబ్ కోశాధికారి అమిదేల జనార్ధన్, దాత బాబురావు, లయన్స్ క్లబ్ సభ్యులు కన్నయ్య, మేడం చంద్రశేఖర్, సెంటర్ నిర్వాహకులు అబ్రహం లింకన్, బాలలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

పీపీపీ విధానాన్ని రద్దు చేయాలి : పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు తీసుకువచ్చిన పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం పత్తికొండలో నాలుగు స్తంభాల మండపం దగ్గర సీపీఐ మండల కార్యదర్శి యు.కారుమంచి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పీపీపీ విధానాన్ని అమలు చేయడం వలన పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందన్నారు. వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు తీసుకు వచ్చిన జీవో నెంబర్ 590, 107, 108లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి నాయకులు ఎన్నికల ముందు నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నబీ రసూల్, డి.రాజా సాహెబ్, మద్దిలేటి శెట్టి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, సురేంద్ర కుమార్, కృష్ణయ్య, పెద్ద ఈరన్న, గిడ్డయ్య గౌడ్, నెట్టికంటయ్య, ప్రజా సంఘాల నాయకులు వెంకటరామిరెడ్డి, రంగన్న, జోహారాపురం కాశి, ఎంకే సుంకన్న, రవికుమార్, పెద్దయ్య, శివ, మాదన్న తదితరులు పాల్గొన్నారు.

హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - కర్నూలు: వినియోగదారులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. గురువారం జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025 సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించబడుతున్న వేడుకలలో భాగంగా గాయత్రి ఎస్టేట్‌లో ఉన్న గాయత్రి జూనియర్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన వినియోగదారుల అవగాహన ర్యాలీని వినియోగదారుల దినోత్సవానికి సంబంధించి ప్రార్థన చేయించిన అనంతరం జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులను చైతన్య పరిచేందుకు వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఈరోజు వినియోగదారుల అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు కళాశాలలో, పాఠశాలలో తదితర ప్రదేశాలలో వినియోగదారుల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, కొనుగోలు చేసే ప్రతి వస్తువు, సేవకు సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. మోసపూరిత ప్రకటనలు, అధిక ధరలు, నాణ్యత లేని వస్తువులపై అప్రమత్తంగా ఉండాలని, వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వినియోగదారుల ఫోరమ్‌లను ఆశ్రయించాలని జాయింట్ కలెక్టర్ ప్రజలను కోరారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల ఫోరం న్యాయమూర్తులు కిషోర్‌కుమార్, నారాయణరెడ్డి, కౌసర్ బేగం, డిఎస్ఓ రాజారఘువీర్, వినియోగదారుల ఫోరం సెక్రెటరీ శివమోహన్ రెడ్డి, వినియోగదారుల అసోసియేషన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టౌర్నమెంట్‌ను ప్రారంభించిన ఎర్రకోట

విశాలాంధ్ర - నందవరం: క్రిస్టిమస్, నూతన సంవత్సరం సందర్భంగా ఇబ్రహీంపురం గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను వైసీపీ సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డిలు ప్రారంభించారు. గురువారం పోటీలను ప్రారంభించి, మాట్లాడుతూ వైసిపి ఇన్చార్జ్ రాజీవ్ రెడ్డి యువతకు ఎప్పుడు అండగా ఉంటారని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన జట్ల మధ్య జరిగే పోటీలు యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని, క్రీడల ద్వారా సామాజిక ఐక్యతను బలోపేతం చేయడమ వైసీపీ ఆశయమన్నారు. యువత జీవితంలో క్రమశిక్షణ, సహనం, పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని, చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలని, గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ స్థాయికి ఎదిగే క్రీడాకారులు రావాలనే లక్ష్యంతో ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో అవసరమని, యువత శారీరకంగా దృఢంగా, మానసికంగా బలంగా ఎదగాలంటే క్రీడలకు ప్రోత్సహము అవసరమన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మి గెడ్డం నారాయణ రెడ్డి, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు చాంద్ బాషా, జడ్పీటీసీ సభ్యులు నిఖిల్ చక్రవర్తి, పాస్టర్ ప్రసాద్, ప్రకాష్ రెడ్డి, బి.వెంకటేష్, చాంద్ బాష, చుక్క మల్లేష్, లింగ మూర్తి, బుజ్జి బాబు, శాంతి రాజు, భాస్కర్, వరాలు, డీలర్ ఆదం, గరకాయల దేవదాస్, పి.ఎసేపు, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయాలి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ టు మైఖేల్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన కస్తూరిబా బాలికల పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థుల యందు సృజనాత్మకత, శాస్త్రీయ విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టమన్నారు. విద్యార్థుల విజ్ఞానానికి సైన్స్ ఫెయిర్ ఎంతో దోహదపడుతుందని ఆయన తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన ప్రథమ ద్వితీయ, తృతీయ విద్యార్థులను జిల్లా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనేందుకు అర్హత ఉంటుందని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి తప్పక సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని, విజయం పొందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన వాటిని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ చైతన్య ప్రవంతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నిర్మల కుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర-పత్తికొండ: పత్తికొండ పట్టణానికి తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం చేసినట్లు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు తెలిపారు. గురువారం కరూలు రోడ్డులోని సుస్వాగతం బోర్డు దగ్గర జలజీవన్ మిషన్ కింద పూర్తి చేసిన తాగునీటి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పత్తికొండ ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడేవారని, 2014 లో తమ ప్రభుత్వ హయాంలో కొత్తపల్లి రిజర్వాయర్ నుండి పత్తికొండకు తాగునీటి సమస్యను నివారించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తపల్లి రిజర్వాయర్ నుండి పత్తికొండకు జల జీవన్ మిషన్ కింద పైపులైన్ ద్వారా 3 కోట్ల రూపాయలు నిధులతో పనులను పూర్తి చేసి పట్టణ ప్రజలకు ప్రతిరోజు తాగు నీరు సరఫరా చేసేలా శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందన్నారు. ఆర్డీవో భరత్ నాయక్, తహసిల్దార్ హుస్సేన్ సాహెబ్, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొమ్ముదీపిక, డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పేర్ల మార్పుతో మోదీ ఉన్మాద చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు : ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరును తొలగించేందుకు కేంద్రం చేస్తున్న చట్టసవరణలు ప్రమాదకరమని ఏపీ రైతుసంఘం కల్లూరు మండల కార్యదర్శి బి.రాముడు ఒక ప్రకటనలో విమర్శించారు. ఇది కేవలం పేరు మార్పు కాదు, ఉపాధి హామీని హక్కు నుంచి దయాదాక్షిణ్యంగా మార్చే కుట్ర అన్నారు. వంద రోజుల ఉపాధి కల్పించలేని ప్రభుత్వం పేర్ల మార్పులపై దృష్టి పెట్టడం సిగ్గుచేటన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టం ముసుగులో పేదల కడుపులు కాల్చే కుట్రలను సహించేది లేదన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, దాని స్థానంలో కొత్త చట్టాన్ని రూపకల్పన చేస్తున్నామని పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ అనే బిల్లును తీసుకువచ్చి పేదల కడుపులు కాల్చే కుట్రలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందన్నారు.

అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు కృషి

విశాలాంధ్ర - గూడూరు: మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజా కుళ్లాయప్ప హెచ్చరించారు. గురువారం గూడూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడుతూ సమాజానికి హాని కలిగించే కార్యకలాపాలను నియంత్రించేందుకు కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, స్థానిక ప్రజల సహ కారంతో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటానని తెలిపారు

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - చిప్పగిరి: మండల పరిధిలోని ఏరూరు గ్రామమునందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గురువారం ఏరూరు గ్రామంలో కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి పట్టణానికి చెందిన ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్ ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజర్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు ఏరూరు గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రసన్న హరికృష్ణ దంపతుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ప్రజలు ఉచిత వైద్య శిబిరము నకు వచ్చి కంటి పరీక్షలు ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేషంగా గ్రామ ప్రజలు తరలిరావడంతో దాదాపు 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో 15 మందికి కంటి ఆపరేషన్ కొరకు ఎంపిక చేశారని మరో 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు.

ర్యాంకులు సాధించడంలో ఆర్‌యూ ముందంజ

విశాలాంధ్ర - ఎడ్యుకేషన్: ఎన్ఎఎస్‌సి ర్యాంకుల్లో రాయలసీమ యూనివర్సిటీ మరింత మెరుగైన స్థానాన్ని సాధించడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరముందని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.వెంకట బసవరావు అన్నారు.రు. ఐక్యూఎస్సి విభాగం ఆధ్వర్యంలో ఎన్ఏఏసి ర్యాంకింగు విధానం గురించి విసి కాన్ఫరెన్సు హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన వర్సిటీ అధ్యాపకులతో సమావేశమయ్యారు. బోధనతోపాటు, పరిశోధన, కోకరిక్యులర్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్, ఎన్ఎస్ఎస్ మొదలైన విభాగాల్లో యూనివర్సిటీలో చేపడుతున్న కార్యక్రమాలను తగినవిధంగా డాక్యుమెంటేషన్ చేసి ఆధారాలతోసహా సమర్పిస్తే ఎన్ఎఎసిలో మంచి ర్యాంకు సాధించే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పీపీపీ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించిన ఎర్రసైన్యం

- పీపీపీ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించిన ఎర్రసైన్యం
- ప్రధాన రహదారిపై బైఠాయించిన వామపక్ష పార్టీల నాయకులు
- పోలీసులతో వాగ్వాదం చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు
- బారులు తీరిన వాహనాలు.. భారీగా ఏర్పడ్డ ట్రాఫిక్ జామ్

విశాలాంధ్ర - ఆదోని రూరల్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పిపిపి విధానంతో ప్రైవేట్ పరం చేయాలన్న ఆలోచన నిర్ణయానికి వ్యతిరేకంగా సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వందలాది మంది ప్రజానీకం, విద్యార్థుల సమైక్యతతో మెడికల్ కళాశాల ముందు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఆందోళన నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాలలు ప్రైవేట్ విధానాన్ని నిరసిస్తూ ఆందోళనలు నిర్వహించాలన్న సిపిఐ పిలుపుమేరకు గురువారం మండల పరిధిలోని ఆరెకల్ గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించి ఆందోళన నిర్వహించారు. తాలూకా ఎస్సై రామాంజనేయులు పటిష్టమైన భద్రత నిర్వహించినప్పటికీ వందలాదిమంది నిరసన కార్యక్రమంలో ప్రజానీకం పాల్గొనడంతో కార్యక్రమం ప్రాధాన్యతకు సంతరించుకుంది. అనంతరం 47వ నెంబర్ జాతీయ రహదారిపై విద్యార్థులతో బైటయించి ప్రభుత్వ విధా నాలకు నినాదాలు చేశారు. సుమారు గంట పాటు రహదారిపై కూర్చోవడంతో వాహనాల రాకపోకలు పూర్తిస్థాయిలో స్తంభించిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు బారులు బారులు తీరడంతో పోలీసులు, ఉద్యమకారుల మధ్య తోపులాట చోటు చేసుకుంది.అటుగా వెళుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి వాహనాన్ని ఉద్యమకారులు అడ్డుకున్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కళాశాలలో నిర్మాణానికి శ్రీకారం చుట్టి ప్రారంభించినప్పటికీ ఐదు మెడికల్ కళాశాలను పూర్తి చేసి అడ్మిషన్లను ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. మిగిలిన 12 మెడికల్ కళాశాలలో నిర్మాణ దశలో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కళాశాలల విధానాన్ని నేరుగారిచే కుట్రలు వస్నుతుందని కూటమి ప్రభుత్వంపై నిప్పులు చేగిరారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం పైబడి నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 30శాతం మెడికల్ కళాశాలల నిర్మాణానికి నిధులతో కేటాయించడం జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో 50 శాతం సీట్లను ప్రైవేట్ విద్యార్థులకు అమ్ముకున్న విషయాన్ని వ్యతిరేకించామని, గతంలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాట మాట్లాడడం ఊసరవల్లి మాదిరిగా రంగులు మార్చడం వంటి వైఖరి రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. నిర్మాణ దశలో ఉన్న 12 మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేట్ కాంట్రాక్టర్లకు ఇచ్చి వైద్య విద్యను కొనసాగిస్తామనడం ఇంతకన్నా సిగ్గుచేటు ఏముందని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వమంతా కూటమి నాయకులే కదా, విశ్లేషకులు మేధావులు ఏమైనా ఉన్నారా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించారు. ప్రభుత్వ విద్య పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చిత్తశుద్ధి ఉంటే మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్మించి ప్రతి పేద విద్యార్థికి వైద్య విద్య అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పిపిపి విధానాన్ని రద్దు చేసి జీవో నెంబర్ 509,107, 108లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, రంగన్న, భాస్కర్ యాదవ్, సిపిఐ పట్టణ కార్యదర్శి టి.వీరేష్, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తిమ్మయ్య, పంపన్న గౌడ్, బసాపురం గోపాల్, కల్లుబావిరాజు, విజయ్, గంగన్న రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్, అంజిత్ గౌడ్, దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ సీనియర్ నాయకులు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెనక్కు తీసుకోవాలని, జీఓ నెం 590, 107, 108 రద్దుచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్ డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఎదుట సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ధర్నా సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహి ంచడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆవుల శేఖర్ మాట్లాడుతూ పీపీపీ విధానం అమలైతే ప్రభుత్వ వైద్యశాల్లో ఉచిత వైద్యసేవలు తగ్గుతాయన్నారు. పేదలు ప్రభుత్వ వైద్యంకు దూరమైతారని తీవ్ర నష్టపోతారన్నారు. వైద్యకళాశాలలను ప్రైవేట్ పరం చేయడం వలన సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు ఎంబీబీఎస్ విద్యకు దూరమవుతారన్నారు. ప్రైవేటీకరణ చేయడం వలన ప్రభుత్వ భూములు, భవననాలు వైద్యశాలలు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి పోయెా ప్రమాదం ఉందన్నారు. వైద్య కళాశాలపై నిర్ణయాన్ని ప్రభుత్వం మార్చుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.మునెప్ప, ఎన్ లెనిన్ బాబు, రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాధం, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు సి.మహేష్, ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, చంద్రశేఖర్, అంజి, ఏఐవైఎఫ్ జిల్లా కార్య దర్శి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి భారతి, నల్లన్న, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగ రాజు, నాయకులు భద్రకుమార్,

రాముడు, మాణి క్యం, సీపీఐ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శతజయంతి ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - ఆలూరు: సీపీఐ వందేళ్ల శతజయంతి ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పి.రామాంజనేయులు పిలుపు నిచ్చారు. గురువారం పెద్దహెూతూరు గ్రామంలో నిర్వహించిన సిపిఐ పెద్ద హెూతూరు శాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిందని, దున్నిన వానిదే భూమి నినాదంతో పేద, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం శతాబ్ద కాలంగా నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పెద్ద హెూతూరు శాఖ కార్యదర్శి కే. రాముడు, సిపిఐ మండల సమితి సభ్యులు సిద్ధలింగ, సభ్యులు షేక్షావలి, పరిషప్ప, నాగేష్, వన్నూర్ వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారి మర్మతులు పనుల కోసం రాస్తారోకో

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు-ఆదోని ప్రధాన రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మబ్బు ఆంజనేయ మాట్లాడుతూ రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు విడుదలైనా ఇంత వరకు రోడ్డు పనులు మొదలు పెట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. గతంలో ఇప్పుడు ఉన్న కూటమి నాయకులే చేపలు పట్టిన సందర్భంగా ఎన్నో ఉన్నాయన్నారు. అప్పుడు రోడ్డు గుర్తుంది కానీ, ఇప్పుడు రోడ్డు గుర్తు రావడం లేదని కూటమి నాయకులపై మండిపడ్డారు. తక్షణమే రహదారి పనులు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇస్మాయిల్, మండల సహాయ కార్యదర్శి దస్తగిరి,రైతు సంఘం నాయకులు విరేష్, రమేష్, మహాదేవ, నాగేష్ పాల్గొన్నారు.

ఆకస్మికంగా గోదామును తనిఖీ చేసిన జేసీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో ప్రజలకు సరఫరా అవుతున్న నిత్యావసర వస్తువుల నిల్వలు సక్రమంగా ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అన్నారు. గురువారం కర్నూలు నగరంలోని చాణీ క్యపురి కాలనీలోని పౌరసరఫరాల ఎంఎల్ఎస్ పాయింట్ గోదామును జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాయింట్ కలెక్టర్ స్టాక్ రిజిస్టర్లు, నిల్వల లెక్కలను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాంలో నిల్వ ఉన్న ధాన్యం, నిత్యావసర సరుకుల భద్రత, నాణ్యత, నిల్వ విధానాలపై గోడౌన్ ఇన్‌చార్జితో చర్చించారు. గోడౌన్ ఆవరణ పరిశుభ్రత, శానిటేషన్ పరిస్థితులు మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని సూచించారు. గోదాములోని చిన్న చిన్న మరమ్మతులు తక్షణమే చేపట్టాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్లు రోజువారీగా అప్డేట్ చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరుకుల నిల్వలు, పంపిణీ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని సూచించారు. ఎటువంటి లోపాలు, వ్యత్యాసాలు తలెత్తకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని గోడౌన్ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ నాగమణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ ఎరువులు ప్రతి ఒక్క రైతుకు అందించాలి

విశాలాంధ్ర- చిప్పగిరి: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీ ఎరువులను ప్రతి ఒక్క రైతుకు అందించాలని ఆలూరు వ్యవసాయ ఏడిఏ చెంగల్ రాయుడు అన్నారు. గురువారం బెల్డోన సహకార పరపతి సంఘం నందు రైతులకు ఖరీఫ్ రబీ సీజన్‌లకు సంబంధించి సబ్సిడీ కింద ఎరువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. బెల్డోన సహకార పరపతి సంఘం ద్వారా ఎరువులను సబ్సిడీ కింద రైతులకు అందించిన విషయం తెలిసినదే.. రైతులకు అమ్మిన ఎరువులకు సంబంధించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సొసైటీ సీఈఓ హరికృష్ణ, చైర్మన్ రామాంజనేయులు, సిబ్బంది ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ యువజన మాస పత్రిక ఆవిష్కరణ



విశాలాంధ్ర - కర్నూలు : ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన యువజన మాసపత్రికను త్రీటౌన్ సీఐ శేషయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐవైఎఫ్ నిరుద్యోగ సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడమే కాకుండా సమాజంలో మాదకద్ర వేలపైన యువతను చైతన్యం చేయడంతో పాటు పోటి పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులకు ఉపయోగపడే విధంగా కెరియర్ గైడ్ల ఉపయోగపడే విధంగా కరెంట్ అఫైర్స్‌తో పాటు వైద్యరంగంపై, చరిత్ర లాంటి సమాచారాన్ని అందిస్తూ మాస పత్రికను ప్రచురించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములగౌడ్, శ్రీనివాసులు, నగర కార్యదర్శి ఎం.బీసన్న, నగర నాయకులు భరత్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి శాస్త్ర, సాంకేతిక వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర - కోడుమూరు: మండల స్థాయి శాస్త్ర, సాంకేతిక వైజ్ఞానిక ప్రదర్శనను గురువారం జీవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి-1 జె.రామచంద్రుడు, మండల విద్యాధికారి-2 హజరయ్య బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.రామచంద్రుడులు కలిసి ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో జీవిఆర్ ఉన్నత పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాల, కోడుమూరు, ఆమడగుంట్ల, లద్దగిరి పాఠశాలల విద్యార్థులు తమ శాస్త్ర సంబంధిత నమూనాలు, ప్రయోగాలను ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. విద్యార్థుల సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యం, శాస్త్రీయ దృక్పథం ఎంతో ప్రశంసనీయమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు రాజరాజేశ్వరి, రత్ననాయక్, శ్రీనివాసరెడ్డి, అనిత కుమారి, బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు సులోచన, జ్యోతి, అమడగుంట్ల ఉపాధ్యాయుడు చంద్రమోహన్, లద్దగిరి ఉపాధ్యాయులు నాగార్జున, విజయుడు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఉస్మాన్ సాహెబ్, లక్ష్మీదేవి, అరుణ, షఫీవుల్లా, సైన్స్ ల్యాబ్ అసిస్టెంట్ గాజుల కృష్ణమోహన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శులతో సమావేశం

విశాలాంధ్ర - సి.బెళగల్ : గ్రామాలలో నిర్వహించే విషయాలపై ఆయా గ్రామాల పంచాయతీ డెవలప్మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గురువారంమండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు డివిజనల్ అభివృద్ధి అధికారిజి వి రమణా రెడ్డి మరియు డివిజనల్ పంచాయతీ అధికారి టి.లక్ష్మీ పంచాయతీ డెవలప్మెంట్ అధికారుల తో సమీక్ష సమావేశము నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం రాణెమ్మ డెప్యూటీ షాషా వలి, ఇంచార్జీ డెప్యూటీ ఎం.సైఫుల్లా బేగ్, పంచాయతీ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గున్నారు.

పిల్లల సంపూర్ణ రక్షణకు పోలియో చుక్కలు



విశాలాంధ్ర-గూడూరు: పిల్లల సంపూర్ణ రక్షణకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంచార అధికారి డాక్టర్ రఘు తనిఖీ చేసి పోలియో చుక్కల పోస్టులను ఆవిష్కరించారు. డాక్టర్ రఘు మాట్లాడుతూ పోలియో బారిన పడ కుండా ఐదేళ్లలోపు ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలని గుర్తు చేశారు. ఈనెల 21 నుండి మూడు రోజులపాటు పోలియో చుక్కలను వైద్యుల బృందాలు వేస్తారని అన్నారు. అంగవైకల్యం తెచ్చిపెట్టి మహ మ్మారి పోలియో వ్యాధిని నిర్మూలించుటకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండి పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో కోరారు. కార్యక్రమంలో వైద్యులు ప్రత్యూష, సమాజిక ఆరోగ్య అధికారి శాంతకుమారి, ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ, పర్యవేక్షకులు రాఘవయ్య, ప్రాజెక్షనిష్ఠ ఖలీల్ పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత వాహన తనిఖీలు

విశాలాంధ్ర - ఆలూరు : మండల కేంద్రంలో పోలీసులు గురువారం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలనే లక్ష్యంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో ముఖ్యంగా చిన్న పిల్లలు వాహనాలు నడుపుతూ పట్టుబడటం ఆందోళనకరంగా మారింది. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, తగిన వయసు రాకముందే ద్విచక్ర వాహనాలు నడుపుతున్న పలువురు మైనర్లను పోలీసులు గుర్తించి వారిపై ఫైన్లు విధించారు. ఈ సందర్భంగా పోలీసులు మైనర్లకు అవగాహన కల్పించారు. ఈ వయసులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఇది వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 19, డిసెంబరు 2025

వన్యప్రాణుల సంరక్షణపై పశుసంవర్ధక శాఖ సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - డోన్ : వన్యప్రాణులను సంరక్షించాలని పశువైద్య అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు తెలిపారు. గురువారం ప్రాంతీయ పశు వైద్యశాల సమావేశ మందిరంలో డోన్, ప్యాపిలి మండలంలో పశు వైద్యులకు, పారా సిబ్బందికి, పశు వైద్యసహాయకులకు వన్యప్రాణుల సంరక్షణ పై డైరెక్టర్ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్టర్ ప్యాపిలి అసిస్టెంట్ డైరెక్టర్, డాక్టర్ పద్మావతి దేవి, డాక్టర్ గౌసియ బేగం, డాక్టర్ భాను, శ్రీధర్ బెంగళూరు శాస్త్రవేత్త, శంకర్ శాస్త్రవేత్త పాల్గొని సిబ్బందికి పవర్ పాయింట్ ప్రసెంట్ టేషాన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. శ్రీధర్ బెంగళూరు శాస్త్రవేత్త మాట్లాడుతూ కొంతమంది పులులను, చిరుత పులులను, చంపి వాటి గోర్లను వెంట్రుకలను, చర్మాన్ని అమ్మి వ్యాపారం చేయుచున్నారని అట్టి వారికి వన్యప్రాణుల సంరక్షణ చట్టం 1972 ప్రకారం శిక్ష అర్హులు. వన్యప్రాణులు పశువులను చంపినప్పుడు పశు వైద్యాధికారి శవ పరీక్షలు నిర్వహించి రైతులకు నష్టపరిహారం చెల్లి స్తుందని తెలిపారు, కొంతమంది దుప్పి మాంసం కోసం వాటిని చంపినా, అడవి పందులను చంపినా, తోడేళ్లను చంపినా, వన్యప్రానులను ఉరివేసి చంపినా శిక్షార్హులు దాని వలన వాటి అంతరించే అంతరించే ప్రమాదం ఉందని తెలిపారు. డోన్, ప్యాపిలి మండలంలో అడవి ప్రాంతంలో ఎక్కువగా చిరుత పులులు ఉన్నాయని, అవి చిన్న చిన్న జంతువులను వేటాడే తింటాయని గొర్రెలు, మేకలను, కుక్కలను, దూడలను తింటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, చిరుతపులులు జనావాస ప్రాంతం లోకి ఇళ్లల్లోకి ప్రవేశించి కుక్కలను, కోళ్ళను, దూడలను పట్టి తింటాయని తెలిపారు. మనుషుల మీద కూడా దాడి చేయడం జరుగుతుందని అవి వచ్చినప్పుడు మనుషులు పరిగెత్తకుండా నిల్చున్న చోటనే నిశబ్దంగా ఉండాలని తెలిపారు. ఐదు సంవత్సరముల కాలంలో పులులు మరియు ఏనుగులు కూడా మన అడవి ప్రాంతంలోకి వచ్చే ఆస్కారం ఉందని తెలిపారు. వాటిని గుర్తించడం అలాంటే చిరుత పులి పాదాలు ముద్రలను బట్టి గుర్తించాలని తెలిపారు.

గ్రామాలను మింగేస్తున్న క్వారీ మైనింగ్

విశాలాంధ్ర - ఆలూరు: మండలంలోని హత్తిబెలగల్, అగ్రహారం గ్రామాల పంచాయతీ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 969-సిలో చేపడుతున్న క్వారీ మైనింగ్ పనులను తక్షణమే, పూర్తిగా నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ క్వారీ మైనింగ్ వల్ల తమ గ్రామాల జీవన విధానం, ఆరోగ్యం, పర్యావరణం తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని పేర్కొంటూ గురువారం హత్తిబెలగల్, అగ్రహారం గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆలూరు తాహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, క్వారీ మైనింగ్ కారణంగా భారీ పేలుళ్లు, దుమ్ము ధూళి, శబ్ద కాలుష్యం పెరిగిపోయి ప్రజలు నిత్యం భయాందోళనలో జీవించాల్సి వస్తోంది. ఇళ్లకు చీలికలు వస్తున్నాయి. సాగుభూములు నష్టపోతున్నాయి. పశువులు, పక్షులు కూడా భయంతో పారిపోతున్నాయి. అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్వారీకి ఇచ్చిన అనుమతులు తమ గ్రామ ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా, ప్రజా వినికిడి లేకుండా మంజూరు చేశారు. ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు అని గ్రామస్తులు వాపోయారు. క్వారీ మైనింగ్ కొనసాగితే తమ గ్రామాలు నివాసయోగ్యం కానివిగా మారే ప్రమాదం ఉందని, పిల్లలు, వృద్ధులు, మహిళలు అనారోగ్య సమస్యలతో బాధపడే పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలిపారు. భూగర్భ జలాలు కాలుష్యం చెందే అవకాశం ఉందని, సాగు పూర్తిగా దెబ్బతింటుందని హెచ్చరించారు. సర్వే నెంబర్ 969సిలోని క్వారీ మైనింగ్ పనులను తక్షణమే నిలిపివేయాలి, ఇచ్చిన అన్ని అనుమతులను సంపూర్ణంగా రద్దు చేయాలి, గ్రామస్తుల భద్రత, ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని తాహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి క్వారీ మైనింగ్‌ను పూర్తిగా నిలిపివేయకపోతే, గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. గ్రామ సర్పంచ్ మౌలాలి, మాజీ సర్పంచ్ ఈరన్న, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ షేక్షావలి, లక్కుండి రాజశేఖర్, ఎంపీటీసీ యమనప్ప, సామాజిక కార్యకర్త కమలాకర్, కత్తి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సెల్ ఫోన్లు పంపిణీ

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: మండలంలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు సెల్ ఫోన్లు పంపిణీ చేసినట్లు సిడిపిఓ లూక్ అన్నారు. గురువారం సెక్టార్ మీటింగ్‌లో 46 అంగన్వాడి కేంద్రంలో ఉన్న అంగన్వాడి కార్యకర్తలకు సాంసంగ్ 5 జి సెల్ ఫోన్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో సమాచారం నిక్షిప్తత చేసుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలకు సెల్ ఫోన్లు అందించిందన్నారు. సెల్ఫోన్లో యాప్ తయారు చేసుకుని పిల్లలకు సంబంధించి నటువంటి పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీల వివరాలు పిల్లలకు సంబంధించిన డేటా పొందపరచుకొని వాటిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి రోజు పిల్లల హాజరు శాతాన్ని ఫోటో తీసి అప్లోడ్ చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, సుగుణమ్మ, సునీత వివిధ గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు సుజాత, సురేఖ, రజినిదేవి, చాందిని, చంద్రావతి తదితరులు ఉన్నారు.

సత్రం అభివృద్ధికి కృషి చేస్తా

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలోని శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రం 2026 సంవత్సర క్యాలెండర్ ను అహోబిలంలోని నరసింహస్వామి సన్నిధిలో సత్రం అధ్యక్షులు శెట్టి విజయకుమార్ ఆదేశాల మేరకు బలిజ సంఘం నాయకులు క్యాలెండర్‌ను విడుదల చేశారు. ముందుగా ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు గూడూరు సంజీవ రాయుడు మాట్లాడుతూ అహోబిలం ఆలయం, సత్రం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు సత్రంలో కల్పిస్తామన్నారు. నూతన క్యాలెండర్ ను బలిజ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: సివిల్ సప్లై హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర కుమార్ డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో సివిల్ సప్లై హమాలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి, ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై అద్దె గోడౌన్ల స్థానంలో ప్రభుత్వ గోడౌన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల అధ్యక్షులు గోపాల్, నాయకులు నరసన్న, చంద్ర, చిన్న హుస్సేన్, పరమేష్, ఉరుకుందు పాల్గొన్నారు.

21న పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల వ్యాప్తంగా ఈనెల 21న నిర్వహించే పల్స్ పోలియో విజయవంతం చేయడానికి ప్రజలంతా సహకరించాలని ప్రభుత్వవైద్యులు కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ హరి చరణ్ రెడ్డి, డాక్టర్ నాగజ్యోతి, అంకిరెడ్డిపల్లి పిహెచ్సి డాక్టర్ నాగార్జున అధికారులు సిబ్బందితో కలిసి పల్స్ పోలియో పోస్టర్స్, బ్యానర్స్ ను ఆవిష్కరించారు. ఈనెల 21న ఆదివారం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో పల్స్ పోల్స్ లో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మండల వ్యాప్తంగా సున్నా నుండి ఐదు సంవత్సరాలోపు 3218 పిల్లలు ఉన్నారని తెలిపారు. పిల్లలందరికీ పోలియో చుక్కలు తల్లిదండ్రులు కచ్చితంగా వేయించాలని అందుకు అందరూ సహకరించాలని కోరారు.

28న గుంటూరులో గిరిజనుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గిరిజన జాబితాలో బి.సి-ఎలో ఉంటూ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా, ఉద్యోగపరంగా ఎంతో అభివృద్ధి చెందిన బోయ వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చాలని కూటమి ప్రభుత్వ ఎంపీలు పార్లమెంట్లో ప్రస్తావించడం యావత్ గిరిజన సమాజం ఒక్కసారి ఉలిక్కిపడిందని, గిరిజనులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ అన్నారు. గురువారం నంద్యాలలోని జివిఎస్ కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశం నిర్వహించి మీడియాతో మాట్లాడుతూ 28న ఆదివారం గుంటూరు అంబేద్కర్ భవనందు రాష్ట్రంలోని గిరిజనుల ముఖ్య నేతల సమావేశం నిర్వహిస్తున్నామని, భవిష్యత్ కార్యాచరణ కొరకై గిరిజన ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, జివిఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు రవీంద్ర నాయక్, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సైదా నాయక్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు దుర్గా నాయక్, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రుచికరమైన భోజనం పెట్టాలి

విశాలాంధ్ర-కొత్తపల్లి: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం రుచికరంగా పెట్టాలని ఎంపీడీవో దాసరి మేరి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కొత్తపల్లి లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంపును పరిశీలిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆధార్ కార్డు ఉండాలి అన్నారు. ఆధార్ కార్డు లేని వారు గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న ఆధార్ క్యాంపుల్లో పాల్గొని ఆధార్ కార్డు చేయించుకోవాలి అన్నారు. అక్కడే ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి స్వయంగా రుచి చూశారు. ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచిగా పెట్టాలి అన్నారు. తమ సొంత పిల్లల భావించి వంట నిర్వాహకులు భోజనాన్ని సిద్ధం చేయాలి అన్నారు. డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు పాఠశాల ప్రధానోపాధ్యా యులు రమణ, పంచాయతీ కార్యదర్శి చిన్న స్వామి ఉన్నారు.

అగౌరవపరచడం సిగ్గుచేటు

విశాలాంధ్ర - చాగలమర్రి: నితీష్ కుమార్ బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉండి ముస్లీం మహిళా డాక్టర్ హిజాబ్ లాగడం ప్రజాస్వామ్య దేశంలో సిగ్గు చేటు అని ఏపి కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మౌళానా అబ్దుల్ మజీద్ ఆరీఫ్ తెలియజేసారు. జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ ముస్లీం మహిళా నఖాబ్‌ను పట్టుకుని లాగడం ఆ మహిళ వ్యక్తిగత అవమానమే కాకుండా కోట్ల మంది ముస్లీమ్ల మతపరమైన భావాలను అవమానించడమే అన్నారు. మత స్వేచ్ఛ,రాజ్యాంగ ఉల్లంఘన చేయడం సరికాదన్నారు. బేటి బచావో - బేటి పడావో అనే నినాదాలు చేసే దేశంలో ఉన్న మనం ఓ విద్యావంతురాలైన మహిళ మనోభావాన్ని దెబ్బతీయడం హేయమైన చర్య అన్నారు. సీఎం నితీష్ కుమార్ ఈ దిక్కుమాలిన పనికి దేశానికి క్షమాపణ చెప్పాలన్నారు.

వినియోగదారుడే రక్షకుడు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు విజయ్ జాతీయ వినియోగ దారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుని చిత్రాన్ని అద్భుతంగా చిత్రించారు. ఈనెల 18 నుంచి 24 వరకు జరగనున్న వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా వినియోగదారుడే రక్షకుడు అన్న భావం ఉట్టిపడేలా చిత్రాన్ని రూపొందించారు. వైవిధ్య భరితమైన చిత్రాలతో అందరినీ ఆకట్టుకుంటున్న చిత్రకారుడు విజయ్ రూపొందించిన వినియోగదారుని చిత్రం అందర్నీ ఆకట్టుకుంది.

ప్రజలకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని మండలం సింగిల్ విండో చైర్మన్ ఎ.షహబుదీన్, వైద్యులు రాజేశ్వరమ్మ, మలేరియా హెల్త్ డిపార్ట్మెంట్ అధికారి మస్తానయ్య, డి.సుబ్బరాజులు అన్నారు. గురువారం మండల కాన్ఫరెన్స్ హాల్ నందు హెల్త్ డిపార్ట్మెంట్ నాయకురాలు శీలం శాంతి, మురహరి శాంతమ్మ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవులందరూ ఏసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, అందరూ సుఖశాంతులతో ఉండాలని, క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవాలన్నారు. వైద్యులు రాజేశ్వరమ్మ ప్రసంగిస్తూ కీర్తనలను ఆలాపించారు. ఈ కార్యక్రమంలో సుబ్బమ్మ, మల్లేశ్వరి, మండల ఆశా ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

స్ఫూర్తి సభ్యులకు ఘన సత్కారం

విశాలాంధ్ర - డోన్ రూరల్: సమాజ హితం కోరుతూ మానవ సేవయే మాధవ సేవ అంటూ అభాగ్యులకు సేవలు అందించడం అభినందించ దగ్గ విషయం అని డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. డోన్ ప్రాంతంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్ఫూర్తి సేవా సమితికి ఉత్తమ సేవా పురస్కారం అందింది. బేతంచెర్ల పట్టణానికి చెందిన లైఫ్ యువనేత్ర సేవా సమితి, లైఫ్ స్వచ్ఛంద సంస్థ వారి వార్షికోత్సవం సందర్భంగా లైఫ్ సంస్థల నిర్వాహకులు బేతంచెర్ల నందు సమాజ సేవకులకు ఉత్తమ సేవా పురస్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథులుగా హాజరైన కర్నూలు డీఎస్పీ శ్రీ మహబూబ్ బాష, డోన్ డీఎస్పీ శ్రీనివాస్ డోన్ పట్టణానికి చెందిన స్ఫూర్తి సేవా సమితి సభ్యులకు ఉత్తమ సేవా పురస్కారం అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు స్ఫూర్తి మధు, మోహన రెడ్డి, భాస్కర్ నాయుడు, వాల్మీకి సురేష్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చింతలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అనుమోషిత అను విద్యార్థిని జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.వి.సుబ్బరాయుడు తెలిపారు. గురువారం స్థానిక పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యార్థిని గత నెల 27 నుంచి 29వ తేదీ వరకు నంద్యాల జిల్లా అహోబిలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బేస్బాల్ పోటీలలో ఉమ్మడి కర్నూలు జిల్లా జట్టు తరఫున పాల్గొని ప్రతిభ కనబరిచి కర్నూలు జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేసింద న్నారు. జనవరి నెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే 69వ జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. వ్యాయామ సంచాలకులు దాదాపీంలను హెచ్ఎం, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, షాకీర్, లింగమూర్తి, నాగేశ్వర్ రెడ్డి, శభానంద్ రెడ్డి, సుబ్బలక్ష్మమ్మ, వెంకటేశ్వరి అభినందించారు.

ముగిసిన కెరీర్ మినీ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - పాణ్యం: మండలంలోని కస్తూర్బా పాఠశాలలో గత నాలుగు రోజులుగా ఏర్పాటు చేసిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నేడు మినీ ఎగ్జిబిషన్‌తో ముగించారు. కస్తూర్బా ప్రిన్సిపల్ శోభారాణి ఆహ్వానం మేరకు మండల విద్యాధికారి కోటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. అందులో భాగంగా విద్యార్థినిలు తయారు చేసిన వివిధ స్టాళ్లను తిలకించారు. పిల్లలలో నేర్చుకోవాలని తపన, భవిష్యత్తు ప్రణాళికలు ఇప్పటి నుంచే నేర్చుకునే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. హెల్త్ కౌన్సిలర్ ఈశ్వర వర ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థినిలు మానసిక ఒత్తిడికి గురికాకుండా తల్లిదండ్రుల కోరికలు గుర్తించి ఒత్తిడి లేని ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చి బాధ్యత విద్యార్థులపై ఉంటుందన్నారు. జిల్లా స్థాయిలో కూడా కస్తూర్బా విద్యార్థినిలు చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో పేరు తీసుకుని రావాలని కోరారు.

కొరియర్, పార్సెల్ డోర్ డెలివరీ మాసోత్సవాలు

విశాలాంధ్ర - బనగానపల్లె: ఆర్టీసీలో ఈ నెల 20 తేదీ నుండి జనవరి 19వ తేదీ వరకు కొరియర్, పార్సల్ డోర్ డెలివరీ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బనగానపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్ శశి భూషణ్ తెలిపారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో కొరియం, పార్సెల్ సర్వీస్ కార్గో విభాగము అతి తక్కువ ధరతో వేగంగా గమ్యస్థానాలకు వారి వారి పార్సెల్సును పంపిస్తున్న విషయం తెలిసిందే దీనిలో భాగంగా 01.09.21 తేదీ నుండి డోర్ డెలివరీ సౌకర్యం ఆర్టీసీ ప్రారంభించింది. ఇందులో భాగంగా ఈనెల 20వ తేదీ నుండి జనవరి నెల 19వ తేదీ వరకు ఆర్టీసీలో డోర్ డెలివరీ మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా డోర్ డెలివరీ 84 పట్టణాలలోని 10 కిలోమీటర్ల పరిధిలో చిన్న కవర్ నుండి 50 కేజీల పార్సల్ వరకు ఈ డోర్ డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

యాగంటి ఉమామహేశ్వరునికి విరాళం అందజేత

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్ : మండలం యాగంటిలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానము నకు హైదరాబాద్ కు చెందిన కూచిబోట్ల భాగ్య శ్రీ రూ.10116 విరాళం, హైదరాబాద్‌కు చెందిన నెక్కంటి శ్రీకాంత్, దివ్య దంపతులు స్వామి వారికి రూ.10116 విరాళంగా అందజేశారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదములు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి డి.పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, ప్రధాన అర్చకులు, ఆఫిస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదోనిని జిల్లాగా ప్రకటిస్తేనే ఆలూరు ప్రాంత అభివృద్ధి

విశాలాంధ్ర - ఆలూరు: ఆలూరు ప్రాంతం సమగ్ర అభివృద్ధి చెందాలంటే ఆదోని ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించడమే ఏకైక మార్గమని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఆలూరు బస్టాండ్ వద్ద ఆదోని జిల్లా సాధన కోసం ఆలూరు జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు చిదానంద, వెంకట రాముడు, తిమ్మప్ప, రవీంద్ర రావు మాట్లాడుతూ, పశ్చిమ ప్రాంతమైన ఆలూరు ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడి ఉందన్నారు. ఆదోని జిల్లా ఏర్పాటు అయితే పరిపాలన సౌలభ్యం పెరిగి, ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందుతాయని తెలిపారు. విద్య, వైద్యం, రవాణా, పరిశ్రమలు వంటి రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడ్డారు. రిలే దీక్షల్లో బీజేపీ నాయకులు ప్రకాష్ రావు, నరసింహులు, రాజగోపాల్, నాయుడు కూర్చొని దీక్ష చేపట్టారు. వీరికి ఆలూరు జేఏసీ నాయకులు భూపేష్, కత్తి రామాంజనేయులు, చంద్రకాంత్ రెడ్డి, రామాంజనేయులు, చాపల గోపాల్ సంఘీభావం ప్రకటించారు. ఆదోని జిల్లా సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ఆదోని జిల్లా ఏర్పాటు జరిగితే పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని, దీంతో వలసలు తగ్గుతాయని అన్నారు. ప్రస్తుతం ఆలూరు ప్రాంతానికి రావాల్సిన ప్రాజెక్టులు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారాలంటే జిల్లా ఏర్పాటు తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఆదోని జిల్లా ఏర్పాటు అంశాన్ని బీజేపీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, ఈ ఉద్యమానికి పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదోని జిల్లాను ప్రకటించి, ఆలూరు ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా జనసేనను పటిష్టం చేసే విధంగా చర్యలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర వ్యాప్తంగా జనసేనను పటిష్టం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ హరి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని జనసేన నాయకులు ఇరిగెల స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా జనసేన పార్టీ ఇన్చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఆళ్లగడ్డకు రావడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా జనసేన పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలి, తాలూకాలో జనసేన ను మరింత బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవడంపై నాయకులు, కార్యకర్తలతో దిశా నిర్దేశం చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ హరి ప్రసాద్ మాట్లాడుతూ వైకాపా హయాంలో రాష్ట్రం ఎంతో వెనకబడిపోయిందన్నారు. వైయస్ జగన్ మూడు రాజధానుల పేరిట రాష్ట్రాన్ని ముక్కలు చేశారన్నారు. తమ అధినేత మంత్రిగా ఉన్న పంచాయతి శాఖలో పదివేల మందికి పదోన్నతులు ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా ముందుకు వెళుతున్నామన్నారు. అమరావతి, పోలవరాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. విశాఖలో గూగుల్ వంటి సంస్థలు వచ్చాయన్నారు. ఈ సమావేశంలో తాలూకా జనసేన సమన్వయకర్త ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, సిరివెళ్ల మండల ఇంచార్జి ఇరిగెల ప్రతాప్ రెడ్డి, ఇరిగెల రామచంద్రరెడ్డి, జున్ను ప్రసాద్ రెడ్డి, రాయలసీమ జోన్ సభ్యులు మాబు హుస్సేన్, రత్నమయ్య, పెసరాయి చాంద్ బాష, బాబు తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాండ్ర, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలోని టిడిపి నాయకులు జయన్న స్వగృహం నందు గురువారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీస్తు జననం మందస్తుగా కేక్ కట్ చేసి, ప్రజలందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాస్టర్ మాండ్ర, ఎమ్మెల్యేకు దేవుని ఆశీర్వాదాలు అందజేశారు.

దేవర మహోత్సవంలో గుడిసే కృష్ణమ్మ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని గనేకల్ గ్రామంలో వెలిసిన శ్రీశ్రీ బంగారమ్మ దేవి దేవర మహోత్సవంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ ఆదోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సమృద్ధిగా వర్ధిల్లాలని కోరుతూ శ్రీ బంగారమ్మ దేవతకు మనస్ఫూర్తిగా పూజలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమెకు గ్రామ ప్రజలు శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో మల్లయ్య, ఎల్లప్ప, సుంకన్న, సవరయ్య, బంగారు బాబు, లక్ష్మన్న, తిమ్మప్ప, లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ మురళి, ఓంకార్, సాదిక్ వలి, లక్ష్మీనారాయణ, రాజశేఖర్, నాగరాజ్, వెంకటేష్, భాస్కర్, మునిస్వామి, వెంకటేష్, భరత్ పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

విశాలాంధ్ర - మిడుతూరు: రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ సరళమ్మ అన్నారు. వారం మండల పరిధిలోని చెరుకు చెర్ల గ్రామంలో సర్పంచ్ మరియమ్మ అధ్యక్షతన భూసార పరీక్షలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాల్సిన ఆవశ్యకతను వివరించారు. భూసార పరీక్షలు చేయించుకోవడం వలన నేలలో పోషకాలు తక్కువ ఉన్నాయో, ఎక్కువ ఉన్నాయో తెలుసుకొని అవసరానికి అనుగుణంగా ఎరువులను వాడుకోవచ్చని తెలిపారు. భూసార పరీక్షలు చేయించుకోవడం వలన వ్యవసాయాన్ని లాభసాటిగా మలుచుకోవడం, నేలను సంరక్షించుకోవడం, మేలైన పంటను ఎంపిక చేసుకోవడానికి వీలవుతుందన్నారు. మండల వ్యవసాయ అధికారి పీరు నాయక్, నంద్యాల భూసార పరీక్ష కేంద్రం ఏవో హేమ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా విద్యాభివృద్ధికి కలిసి పని చేద్దాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లా విద్యాభివృద్ధికి కలిసి పనిచేద్దామని ఎస్టీయు నాయకులు అన్నారు. నంద్యాల జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎస్. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎం.అజాంబేగ్, ఆర్థిక కార్యదర్శిగా టి.నూరుల్లా, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి వై. వెంకటరామిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.శివశంకర్ లు జిల్లా విద్యాశాఖాధికారి పి.జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. అందుకు డిఇఓ స్పందిస్తూ అందరం కలిసి అభివృద్ధి చేసి చూపిదామన్నారు. అనంతరం ఉపాధ్యాయ సమస్యలపై డిఇఓకు వినతిపత్రం అందజేసారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి గోపాలకృష్ణ, నాగేంద్ర కుమార్, శ్రీనివాసులు, నరసింహారావు, నరసింహారావు, సుబ్బయ్య, రంగస్వామి, గాండ్ల నాగేంద్ర, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ఆత్మకూరు పట్టణంలో ఈనెల 23వ తేదీన హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్న హిందూ సమ్మేళన సమితి సభ్యులు తెలియజేశారు. గురువారం సమ్మేళనం కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అనేక సంవత్సరాల నుంచి నిరంతరం శ్రమిస్తూ హిందూ సమాజాన్ని జాగృతం చేస్తూ ప్రతి ఒక్కరిలోను జాతీయ బావాలను నిర్మాణం చేస్తూ నేడు రెండవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హిందూ సమ్మేళనం నిర్వహించాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి తలపెట్టిందన్నారు. విశిష్ట అతిథిగా వేదాంతగీత శివం ఫౌండేషన్ అధ్యక్షులు పూజ్యశ్రీ ఆచార్య అభినవ శంకరానంద స్వామీజీ, ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిణి సభ్యులు యుగంధర్ హాజరవుతున్నట్లు తెలిపారు. హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలో ఈ నెల 21న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సంచార చికిత్సల నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి కోరారు. చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 0-5 ఏళ్లలోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈ నెల 21 న 32 పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, మిగిలిన వారికి 22, 23 తేదీలలో ఇండ్ల వద్దకు చుక్కలు వేయాలన్నారు. మండల వ్యాప్తంగా 4,678 పిల్లలకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైద్యులు తస్లీమా సుల్తానా, ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్బరాయుడు, హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మనోహర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య, అంగన్‌వాడీ పాల్గొన్నారు.